CCE-II-RR/PR/PF/NSR/NSPR(A)/888/4002

**A**

# ಜೂನ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 2
# JUNE 2024 EXAMINATION - 2

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**CCE RR/PR/PF/ NSR/NSPR FULL SYLLABUS**

Question Paper Serial No.

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**
**Code No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
## Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Regular Repeater / Private Repeater / Private Fresh / NSR / NSPR)**

ದಿನಾಂಕ : 14. 06. 2024 ] [ Date : 14. 06. 2024

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-15 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-30 ರವರೆಗೆ ] [ Time : 10-15 A.M. to 1-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

***విద్యార్థులకు సాధారణ సూచనలు :***

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు. ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**14. 06. 2024**

**Tear here**

**I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 6 × 1 = 6**

1. పరోపకారం — ఇది ఈ సంధియగును

   (ఎ) సవర్ణదీర్ఘ సంధి

   (బి) గుణ సంధి

   (సి) త్రిక సంధి

   (డి) యణాదేశ సంధి

2. అరటికాయ, జామకాయ, గండెకాయ, మామిడికాయ ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

   (ఎ) అరటికాయ

   (బి) మామిడికాయ

   (సి) గండెకాయ

   (డి) జామకాయ

3. జమున — ఇది ఈ గణమగును

(ఎ) 'భ' గణం

(బి) 'న' గణం

(సి) 'ర' గణం

(డి) 'త' గణం

4. చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్విగు సమాసం

(బి) కర్మధారయ సమాసం

(సి) షష్ఠీతత్పురుష సమాసం

(డి) ద్వంద్వ సమాసం

5. కొరకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) చతుర్థీ విభక్తి

(బి) ద్వితీయా విభక్తి

(సి) తృతీయా విభక్తి

(డి) పంచమీ విభక్తి

6. రామాయణంలోని భాగాలను ఇలా పిలుస్తారు

(ఎ) పర్వములు

(బి) కాండలు

(సి) సర్గలు

(డి) స్కంధములు

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. య, వ, ర లు : యణ్ణులు :: క, చ, ట, త, ప లు : ......................... .

8. పుణ్యం : పున్నెం :: గౌరవం : ......................... .

9. పురోగతి = అభివృద్ధి :: మక్కువ = : ......................... .

10. కష్టం × సుఖం :: సత్యం × : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. ఎలాంటి భూషణం నిజమైన భూషణం ?

12. వాణిజ్యవేత్త ఎలాంటివాడు ?

13. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ?

14. కన్నడంలో సామెతను ఏమంటారు ?

15. తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవరు ?

16. అంధకారంలో దీపం ఎలాంటిది ?

17. పాండవాంగన ఎవరు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. 'పంపాసరోవరం' అనే పేరు ఎలా వచ్చింది ?

19. చులకనైన వస్తువులేవి ?

20. మట్టిదివ్వె ఎందుకు నిలువదు ?

21. కర్ణునికి ఏది ఇంద్రజాలమనిపించింది ?

22. ఏయే విషయాలలో మితవ్యయాన్ని పాటించాలి ?

23. ఆదాయసేకరణ అనగా ఏమి ?

24. ఏవి ఉత్తరోత్తర బలీయాలు ?

25. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

26. 'పెద్దలమాట చద్దిమూట' అని ఎందుకంటారు ?

27. సూరన కవితా లక్షణాలేవి ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** **2 × 3 = 6**

28. ఎఱ్ఱాప్రెగ్గడ

29. దేవులపల్లి రామానుజరావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** **1 × 3 = 3**

30. "ఇరులు నిశాసతీభుజములెక్కి శిరమ్మునసిక్కితారకా"

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. జానకి కోకిల లాగా అందంగా పాడింది.

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** **1 × 3 = 3**

32. కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?

***లేదా***

పేదవాని కోపం పెదవికి చేటు.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

33. సన్మాన వేదిక సంతాపవేదికగా మారింది.

34. ఈ సందర్భములోనే వారి సాహితీ జీవన స్రవంతి విస్తృతమైంది.

35. దేశభాషలందు తెలుగులెస్స అనునానుడి ఎరుగరా!

36. పటుదుష్టభాషల వర్జింపవలదు.

37. ఇంకేటి బ్రతుకు పోనాకు.

38. మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల ?

**X.** కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు

విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు

పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు

మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. ఆకాశంబును భూమియున్ ....................................

.....................................................................

.....................................................................

............................................... భక్తచింతామణీ!

**లేదా**

చదువదియెంత ................................................

.....................................................................

.....................................................................

............................. పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

**XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : 2 × 4 = 8**

41. శకుంతలను అత్తవారింటికి పంపునప్పుడు కణ్వుడు ఎలా బాధపడ్డాడు ?

*లేదా*

ఆశ్రమాన్ని వదిలి వెళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధపడింది ?

42. అదృష్టవంతులకు ఆపదలు సంపదలుగనే పరిణమించును కదా! దీనిని వివరించండి.

*లేదా*

కౌరవ పాండవుల మధ్య కలహానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహా బౌద్ధస్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహా ప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ.శ. 1779 లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయర్‌గా పని చేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో ఉన్న 'దీపాలదిన్నె' అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడి ఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించారు. అమరావతి స్తూపం సమున్నత దశలో

ఉన్నప్పుడు ఇక్కడి బౌద్ధభిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలను వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పేరు వచ్చింది. బుద్ధుడి జీవిత ఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసిన వారి పేర్లు శాసనాల్లో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని తన వంతుగా దీపాలదిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద అతడిని ఆకర్షించింది. ఈ శిల్ప సంపద గురించి అతను ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.

*ప్రశ్నలు :*

అ) 'దీపాలదిన్నె' అని ఏ ప్రదేశాన్ని పిలుస్తారు ?

ఆ) అమరావతిలోని అద్భుత శిల్ప సంపదను గర్తించినది ఎవరు ? ఎప్పుడు ?

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. విద్యుత్‌కొరతను నివారించమని విద్యుత్‌శాఖాధికారికి ఒక లేఖ వ్రాయుము.

*లేదా*

మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. విద్యార్థులు – సంఘసేవ

***లేదా***

జాతీయ సమైక్యత

DO NOT WRITE ANYTHING HERE